ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 29, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10

# కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకూ ఇదే చొరవతో పని చేయాలి

- జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు
- తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్





## చివరి గింజ వరకూ కొనుగోలు

# రైతుకు నష్టం జరగనివ్వం

– తడిసిన ధాన్యానికీ పూర్తి మద్దతు ధరే: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి, మే 28 ప్రజా జ్యోతి; రాష్ట్రంలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల చివరి గింజ వరకూ ప్రభుత్వం పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగనివ్వమన్నారు.గురువారం పెద్దపల్లి ఐడీఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు



# సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు తరలించాలి

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



వేములవాడ,మే,28,ప్రజాజ్యోతి వేములవాడ రూరల్ మండలం లోని వట్టేముల ఫాజుల్ నగర్ గ్రామాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం రోజున పర్య టించారు రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్,మండల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల

# మత్తుకు బానిసలొద్దు..!

- డ్రగ్స్ రహిత సమాజంకై పాటుపడుదాం
- యువత మేల్కొంటేనే భవిష్యత్తు
- డ్రగ్స్ నిర్మూలణ కోసం
- తైక్వాండో బాలికల వినూత్న ప్రచారం







# త్యాగానికి ప్రతీక బక్రీద్

– మండలంలో ఘనంగా ఈద్- ఉల్ -అధా వేడుకలు

చిగురుమామిడి/మే 28, ప్రజా జ్యోతి చిగురు మామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఇందుర్తి, ఉల్లంపల్లి, కొండాపూర్, చిగురుమామిడి, ముది మాణిక్యం, ముల్కనూర్, బొమ్మనపల్లి, రేకొండ తదితర గ్రామాల్లో ఈద్-ఉల్-ఆధా బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని మేజర్ గ్రామమైన

# మత్తుకు బానిసలొద్దు..!

- డ్రగ్స్ రహిత సమాజంకై పాటుపాడుదాం
- యువత మేల్కొంటేనే భవిష్యత్తు
- డ్రగ్స్ నిర్మూలణ కోసం
- తైక్వాండో బాలికల వినూత్న ప్రచారం




**కోనరావుపేట, మే.28(ప్రజాజ్యోతి)** మత్తు పదార్థాలకు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్, గంజాయి సేవించుటకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును చేతులారా చేజార్చుకుంటున్నారు. ఆ మత్తులో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, తల్లిదండ్రులకు సమాజానికి భారంగా తయారవుతున్నారు. పోలీస్ యంత్రాంగం,అధికారులు,పాలకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రచారాలు, కార్యక్రమాలు నిర్వహించిన యువత మాత్రం మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారు. మత్తులో చేసిన పనులకు జైలు జీవితాలను కూడా అనుభవిస్తున్నారు. ఇలాంటి సమయంలో పోలీసులు,అధికారులు చేస్తున్న డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాల్లో తమ వంతుగా తైక్వాండో బాలికలు తోడ్పాటు అందిస్తున్నారు. కోనరావుపేట మండల సన్రైస్ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో బాలికలు డ్రగ్స్, మత్తుపదార్థాల కలిగి అనర్థాలపై డ్రాయింగ్ వేసి, తైక్వాండో స్టైలులో ప్రచారానికి తెరలేపారు. కిక్స్, స్ట్రెచింగ్, బ్యాలెన్సింగ్ పద్ధతుల్లో బాలికలు పోస్టర్లు పట్టుకొని ప్రచారం చేస్తున్నారు. బాలికలు తయారుచేసిన పోస్టర్లలో డ్రగ్స్ వద్దని చెప్పు.. యువత మేలుకో డ్రగ్స్ ను వదులుకో.. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం.. పొగ తాగుట హానికరం లాంటి అర్థాలు వచ్చే విధంగా బొమ్మలు గీశారు. ఈ సందర్భంగా బాలికలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం యువకులు మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వాటికి అలవాటు పడకుండా ఉండాలంటే టైక్వాండో నేర్చుకోవడం ద్వారా అలాంటి చెడు వేసినాలకు దూరంగా ఉండడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా డ్రగ్స్ పై అధికారులు చేస్తున్న ప్రచారంలో తమ వంతు సాయంగా ఈ వినూత్న ప్రచారం చేస్తున్నామన్నారు. మా ప్రచారంతో ఒక్కరు మత్తుపదార్థాలు వీడి, గౌరవంగా జీవిస్తే చాలు అన్నారు. అంతేకాకుండా యువకులు చెడిపోకుండా ఉండేందుకు ప్రధానంగా తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు.

**ఆటలతో అలవాట్లు మారుతాయి**

**శ్రీనివాస్, తైక్వాండో కోచ్**



యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఉండాలం టే ఆటలు ఎంతో దోహదపడ తాయి. ఆటలపై శ్రద్ధ ఉన్నప్పుడు ఈ మత్తు పదార్థాల అలవాటు దరిదాపుల్లోకి రాకుండా ఉంటాయి. పలు గ్రామాల్లో సమ్మర్ క్యాంపు ల ద్వారా తైక్వాండో నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు యువకులను పంపిస్తే ఈ మత్తు పదార్థాల దూరంగా ఉంటారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి పాటుపడదాం.



# మొలంగూర్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు,

**శంకరపట్నం: మే 28 (ప్రజా జ్యోతి)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి మసీదులకు చేరుకున్నారు. మొలంగూర్ మసీదులో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మౌల్వి నమాజ్ చేయించిన అనంతరం ప్రపంచ శాంతి కోసం, దేశంలో సుభిక్షం కోసం, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి గుర్తుగా ఖుర్బానీ ఇచ్చారు. బక్రీద్ పురస్కరించుకుని గ్రామంలోని హిందూ, ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా ఈ పండుగ నిలిచింది. స్థానిక ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముస్లిం సోదర సోదరిమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు..

## – ప్రభుత్వ విప్ విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి మే 28 ప్రజాజ్యోతి;** పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట సమీపంలో గల చందపల్లి ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం రోజున అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొని పెద్దపల్లి జిల్లా ముస్లిం సోదర సోదరిమణులకు తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు ముస్లిం మత పెద్దలు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గింజ కటింగ్ లేకుండా మక్క. వరి .ధాన్యంప్రభుత్వం కొంటుంది.

**కావల్సుకొని రాజకీయ రాద్ధాంతం చేస్తున్నారు**

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**



**కాల్వ శ్రీరాంపూర్ మే 28 (ప్రజా జ్యోతి)** రైతులు పండించిన వరి మొక్కజొన్న ధాన్యం. గింజ కటింగ్ లేకుండా ప్రభుత్వం కొంటుందని ప్రతిపక్షాల వా ళ్లు కావల్సుకొని రాజకీయం కోసం రాద్ధాంతం చేస్తున్నారని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ గురువారం రోజు నవిమర్శించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల మొక్కల కొనుగోలు కేంద్రంలో చెడిపోయి ఉన్న సంచులను ప్రభుత్వ విప్పు చిం తకుంట విజయరమణారావు ఆదేశాలతో తొలగించారు. రైతుకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గత ప్రభుత్వం కటింగులతో రైతులను మోసం చేసింది ఏ ఒక్క రైతు మరిచిపోవద్దని ఆయన హితువు పలికారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ న వేన సదయ్య .వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సర్పంచ్ బంగారు రమేష్. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. డైరెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు103 జయంతి



**శంకరపట్నం: మే 28 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఈరోజు విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ నీయులు శ్రీ నందమూరి తారక రామారావు గారి 103 వ జయంతి మరియు 2026 మహానాడు సందర్భంగా శంకరపట్నం మండలం లోని టీడీపీ జెండా గద్దె వద్ద మోరె ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో చీం = చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ,అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ అనంతరం మాట్లాడుతూ తెలుగు జాతివైభవాన్ని దేశం నలుమూలల చాటి చెప్పిన ఘనత శ్రీ నందమూరి తారక రామారావు గారిదని, చిత్ర రంగానికి ఆయన ఎనలేని సేవ చేశారని అన్ని పాత్రలు పోషించి ప్రజల హృదయాలలో నిలిచిపోయారని, అనంతరం రాజకియాలలో ప్రవేశించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, రాజకీయాలలో ఆయన చేసిన మార్పుల వల్ల ఈరోజు బడుగు బలహీన వర్గాలు నాయకత్వ పటిమను ప్రదర్శిస్తున్నాయని తెలిపారుఆయన వేసిన బాటలోనే తర్వాత వచ్చిన ప్రభుత్వాలన్నీ ఆయన పథకాలను కొనసాగిస్తున్నాయని తెలిపారు. నందమూరి తారక రామారావు, గారు తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలలకు అధికారం లోకి తీసుకు వచ్చిన ఘనత ఆయనది. చీ = ముఖ్య మంత్రి అయన తరువాత రెండు రూపాలకు కిలో బియ్యం, పేద వాళ్ళ కు ఇండ్లు, వృద్ధులకు పెంచాన్, పటేల్, పట్వారి వ్యవస్థ పై ఉక్కుపదం మోపిన నాయకుడు. రైతులకు భూమి శిస్తూ నుండి విముక్తి కలిగించిన ఏకైక ముఖ్య మంత్రి. మహిళలకు సమానహక్కులు కలిగి ఉండేలా జీవో తీసుకొచ్చిన మహనీయులు. మహిళా సంఘాలకు ఋణలాతో పాటు సంక్షేమ పథకలు, చట్ట సభల్లో అధికారాలు తీసుకు వచ్చిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు బైరి తిరుపతి, షాబీర్, దాసారపు సాగర్,వీరమాల్లు బూర్ల కొమురయ్య, తో పాటు టీడీపీ నాయకులు హాజరైనారు.

## మార్కెట్ యార్డ్‌లో రైతుల అరిగోస

..కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శలు



**పెద్దపల్లి ప్రతినిధి, మే 28 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. గురువారం మార్కెట్ యార్డును సందర్శించిన ఆయన, నెల రోజులుగా మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. బార్దాన్ సంచులు, సుతిలి కూడా రైతులే కొనాల్సి వస్తోందని మండిపడ్డారు. మిల్లర్లు తరుగు పేరిట రైతులను దోచుకుంటున్నారని, నిబంధనలకు విరుద్ధంగా అధిక తూకాలు వేస్తూ క్వింటాలుకు 5 నుంచి 6 కిలోల వరకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అజ్మత్ ఉల్లా హుస్సేన్ కు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి



గంభీరావుపేట మే 28 (ప్రజా జ్యోతి); రాష్ట్ర వాక్ఫోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి గంభీర పేటలోని అజ్మతుల్లా హుస్సేన్ ను ఇంటికి గురువారం వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తేనేటి విందు స్వీకరించారు. వీరి వెంట ఎస్సై పి అనిల్ కుమార్ ఉన్నారు.

## వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల చర్య

– రెడ్డిపల్లి బస్టాండ్ వద్ద ట్రాక్టర్ స్వాధీనం



**వీణవంక, మే 28(ప్రజాజ్యోతి ) వీణవంక:** మండలంలోని రెడ్డిపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలి పారు. వివరాల్లోకి వెళితే.. కొడపాక గ్రామానికి చెందిన కోలుగురి రాజకుమార్, తండ్రి సమ్మయ్యకు చెందిన టీఎస్ 02 యూబీ 44 22 ఇంజన్ నంబర్, టీఎస్ 02 యూబీ 4423 ట్రాలీ నంబర్ గల ట్రాక్టర్‌తో ఎలాంటి అనుమతులు, సరైన పత్రాలు లేకుండా అక్ర మంగా ఇసుక తరలిస్తుండగా పోలీసులు తనిఖీల్లో గుర్తిం చా రు. దీంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని సంబంధిత కేసు నమో దు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రజకుల ఆత్మగౌరవంపై ఎమ్మెల్యే పేరుతో దాడి

–స్వార్థ కులరాజకీయ ప్రయత్నాలు మానుకోవాలి

– మన రజకసంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్




**పెద్దపల్లి ప్రతినిధి, మే 28 ప్రజాజ్యోతి;** జిల్లా కేంద్రంలో రజకుల భూమి వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును కీర్తిస్తూ విజ్జన్ననగర్ బోర్డును ఏర్పాటు చేయడం యావత్ రజక సమాజాన్ని అవమానించడమేనని మన రజకసంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్ అన్నారు. తెలంగాణ పోరాట యోధురాలు, వీర వనిత చిట్యాల ఐలమ్మ పేరు పెట్టాల్సింది పోయి, రాజకీయ నాయకుల పేర్లతో బోర్డులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, కొందరు చోటమోటా నేతలు తమ స్వలాభాల కోసం రజక కులాన్ని మంటగలిపే విధంగా దృశ్చర్యాలకు పాల్పడుతున్నారని రమేష్ మండిపడ్డారు. ఎమ్మెల్యే మెప్పుకోసం కాంగ్రెస్ ముసుగులో ఉన్న రజకసంఘం నాయకుడు, తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రజక జాతిని వాడుకోవడం సిగ్గుచేటని బొడ్డుపల్లి రమేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భజన చేయాలనుకుంటే ఇతర మార్గాలను ఎన్నుకోవచ్చునని, కానీ రజకజాతి పేరును వాడుకునే హక్కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రజకులకు 100ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, దోబీ ఘాట్ నిర్మిస్తామని గొప్పలు చెప్పిన ఎమ్మెల్యే, అధికారంలోకి వచ్చాక రజకులను పట్టించుకున్న దాఖలాలు లేవని రమేష్ ఆరోపించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, ఇప్పుడు రజకుల భూమిపై బోర్డులు వేస్తూ రాజకీయ డ్రామాలు చేయడం మానుకోవాలని ఆగ్రహించారు. పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహరరెడ్డి రజక సంఘం నిర్వహించే బోనాల జాతరలకు వెండి కిరీటాలు, ఆభరణాలు సమర్పించడం ద్వారా ఆయన సంఘం పట్ల తన భక్తిని, గౌరవాన్ని చాటుకున్నారని, పేద రజకులకు పుస్తె-మట్టెలు అందించడం, బియ్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మపై గౌరవంతో, ఆమె విగ్రహ ఏర్పాటు చేశారని, నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు కూడా ఆయన సుముఖంగా ఉన్నట్లు రమేష్ వివరించారు. రజక సమాజాన్ని తక్కువ అంచనా వేసి, కబళించాలని చూస్తే ఊరుకునేది లేదని, ఎమ్మెల్యే పేరుతో ఉన్న అనధికారిక బోర్డులను వెంటనే తొలగించి, వీర వనిత చిట్యాల ఐలమ్మ పేరుతో నామకరణం చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్త ఆందోళనలు ఉధృతం చేస్తామని ఓ పత్రిక ప్రకటనలో హెచ్చరించారు.

## సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు తరలించాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**వేములవాడ,మే,28,ప్రజాజ్యోతి** వేములవాడ రూరల్ మండలం లోని వట్టేముల ఫాజుల్ నగర్ గ్రామాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం రోజున పర్య టించారు రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్,మండల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి తరలించాలని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో రైతులు అధైర్యపడకుండా ధాన్యం సేకరిస్తామని భరోసా కల్పించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.

# వివోఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యురాలు జవ్వాజీ విమల.



**కొనరావుపేట, మే.28(ప్రజాజ్యోతి)**వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమల, డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో వివోఏ ల రాష్ట్ర పిలుపులో భాగంగా సమ్మె నిర్వహిస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బతుకమ్మ ఆడుతూ పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జవ్వాజి విమల, మాట్లాడుతూ.. వివోఏ లతో వెట్టి చాకిరి పనులు చేపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. వివోఏలు చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్నారని అయినా ప్రభుత్వాలకు కనువిప్పు కలగటం లేదని ఎద్దేవ చేశారు. పని ఒత్తిడి తగ్గట్టుగా కనీస వేతనాలు చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. కనీస వేతనం రూ. 20 వేలు ఇవ్వాలన్నారు. వివోఏ లా సమస్యలు పరిష్కరించకుండా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. తక్షణమే వాళ్లకు రూ. 20 వేల ఫిక్స్ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి వివోఏల సమస్యలు పరిష్కరించాలి. లేనియెడల సీఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో ఏల మండల జేఏసీ నాయకులు మనీషా, సంధ్య, సుధీష్ణ, జోష్ణ,మహిత, మమత, పద్మ, వజ్రవ్వ, వనిత, మంజుల, పుష్పలత, విజయ, సాగర్, శ్రీనివాస్, వివో ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకూ కొనుగోలు

# రైతుకు నష్టం జరగనివ్వం

### – తడిసిన ధాన్యానికీ పూర్తి మద్దతు ధరే: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి, మే 28 ప్రజాజ్యోతి: రాష్ట్రంలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల చివరి గింజ వరకూ ప్రభుత్వం పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగనివ్వమన్నారు. గురువారం పెద్దపల్లి ఐడీఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 లక్షల మంది రైతులకు రూ. 11 వేల కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఇంకా 15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. ఇసుక రవాణా వాహనాలను కూడా వచ్చే 4 నుంచి 5 రోజుల పాటు ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని వెల్లడించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క కిలో ధాన్యానికీ తరుగు కోత విధించలేదన్నారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని, అందుకు అనుగుణంగా మిల్లింగ్ కేటాయింపులు పెంచాలని కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు రూ. 788 కోట్ల విలువైన 3.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జూన్ 5 నాటికి 100 శాతం కొనుగోళ్లు పూర్తి చేస్తామని వెల్లడించారు.



## బాయిల్డ్ రైస్ మిల్లుకు అనుమతి ఇవ్వొద్దంటూ గ్రామస్తుల ఆందోళన



సుల్తానాబాద్, మే 28: (ప్రజా జ్యోతి) మండలంలోని కందునూరుపల్లి అనుబంధ గ్రామం హనుమాన్లపల్లిలో ఉన్న అంజనా, రా రైస్ మిల్లు ముందు గ్రామస్తులు గురువారం ఆందోళనకు దిగారు. రా రైస్ మిల్లును బాయిల్డ్ రైస్ మిల్లుగా మార్చేందుకు అనుమతులు ఇవ్వవద్దని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, అధికారిక అనుమతులు పొందకముందే బాయిల్డ్ రైస్ మిల్లుకు సంబంధించిన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వెంటనే పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మిల్లు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మిల్లు యాజమాన్యం మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. బాయిల్డ్ రైస్ మిల్లు వల్ల గ్రామంలో కాలుష్యం పెరిగే అవకాశం ఉందని, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను అధికారులు వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చొప్పరి అంజయ్య, మహేష్, సంతోష్, గ్రామస్తులు శ్రీనివాస్, లక్ష్మణ్, హరీష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

### – మాజీ కోఆప్షన్ సభ్యుడు హైమద్ హుస్సేన్

### – గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని మైనార్టీ మాజీ కోఆప్షన్ సభ్యుడు హైమద్ హుస్సేన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



బోయినిపల్లి, మే 28 (ప్రజా జ్యోతి) బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతీయ సంస్కృతిలో గోవుకు విశిష్ట స్థానం ఉందని, గోమాతను పూజించడం మన సంప్రదాయమని తెలిపారు. గోవు పాలు, పెరుగు, నెయ్యి, పేడ, మూత్రం అన్నీ మానవాళికి ఉపయోగపడతాయని, వ్యవసాయానికి గోవు వెన్నెముక అని పేర్కొన్నారు. మతాలకు అ–తీతంగా గోసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గోవధ నిషేధం కఠినంగా అమలు చేయాలని కోరారు. దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణ కోసం ఆవును జాతీయ జం తువుగా గుర్తించి చట్ట బద్ధత కల్పి ంచాలని విజ్ఞప్తి చేశారు. బక్రీద్ సంద ర్భంగా సోదరభావం, శాంతి వెల్లివిరియాలని ఆకాం క్షించారు.

## బక్రీద్ వేడుకలు



కొనరావుపేట, మే.28(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి ఆనందంగా వేడుకలు నిర్వహించారు.

## వడదెబ్బ తో వృద్ధుడి మృతి



బోయినిపల్లి, మే28( ప్రజా జ్యోతి) బోయినిపల్లి మండ లం లోని బూరు గుపల్లి గ్రా మంలో గౌడ కుటుం బానికి చెందిన పెరుమాండ్ల సం జయ్య 78 గత కొంత కాలంగా విపరీతమైన ఎండ లకు తట్టు కోలేక మృతి చెందినట్లు కుటుంబ స భ్యు లు తెలిపా రు. బుధ వారం రోజున తీవ్ర అస్వస్థత కు గు రి అయి రాత్రి 7 గంటలకు ఇంటి వద్ద మృతి చెందినట్లు పేర్కొన్నారు.

### నిధులు మంజూరు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించిన ముస్తఫా నగర్ గ్రామ ఉపసర్పంచ్ శివంది దేవేందర్



గంభీరావుపేట మే 28 ( ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ శివంది దేవేందర్ గురువారం రోజున ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని కలిసి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నవించడం జరిగింది బోదరు కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి మరియు అంగన్వాడీ బిల్డింగ్ కు మరి కొన్ని నిధులు తోపాటు వివిధ అభివృద్ధికి పనులకు నిధులు మంజూరు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు.

# చివరి గింజ వరకూ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తాం

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు
- ఇసుక రవాణా వాహనాలను ధాన్యం కొనుగోలుకు వినియోగించాలి
- డిఫాల్ట్ రైస్ మిల్లులు బకాయిలు చెల్లిస్తే ధాన్యం కేటాయింపు
- మే నెలాఖరులోగా యాసంగి కొనుగోళ్లు పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో

రివ్యూ నిర్వహించిన మంత్రి ఉత్తమ్



**పెద్దపల్లి, ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి;** ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం పెద్దపల్లి ఐడిఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 8 లక్షల మంది రైతులకు రూ. 11 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. 15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు. మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని, రైతులకు మాత్రం నష్టం జరగనివ్వమన్నారు. రైతుల చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇసుక రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. రా ష్ట్రవ్యా ప్తంగా ఏర్పాటు చేసిన 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా, ఎఫ్‌సీఐ కేవలం 51 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందన్నారు. ఎఫ్‌సీఐ కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ. 16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని, ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు. జిల్లాలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమ ణారావు మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని, అందుకు అనుగుణంగా రైస్ కేటాయింపులు పెంచాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో యాసంగిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు రూ. 788 కోట్ల విలువైన 3.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. జూన్ 5 నాటికి 100 శాతం కొనుగోళ్లు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆన్‌లైన్ ఎంట్రీలు, ట్రక్ షీట్ జనరేషన్, రైతుల చెల్లింపుల్లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. జిల్లాలో 6.9 లక్షల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 5.7 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగంలో ఉన్నాయని, ఇంకా 1.2 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం అందుబాటులో ఉందన్నారు. మొక్కజొన్న కొనుగోళు కూడా సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసి అవసరమైన నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 185 కోనుగోలు కేంద్రాల ద్వారా 65 వేలు మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు సంబంధించి పెద్ద పల్లిలో 20 వేల వరంగల్ లో 20 వేల మెట్రిక్ టన్నుల, హన్మకొండ లో 10 వేల మెట్రిక్ టన్నులు మిల్లింగ్ కొరకు పౌరసరఫరాల శాఖ అలాట్మెంట్ చేసిందని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో హార్వెస్టింగ్ కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా జరుగుతుందని, చాలా మండలాలో ఇంకా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావాల్సి ఉందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు 100 మట్టి, ఇసుక రవాణా వాహనాలను కూడా ధాన్యం కొనుగోళ్ల కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో స్టోరేజీ ప్లేస్ తక్కువగా ఉన్నందున ఇతర జిల్లాల మిల్లులకు కూడా ట్యాగ్ చేయాలని కోరారు. అంతకుముందు పెద్ద కలవల్ల ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య సురేష్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కాలిందిని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**వేములవాడ,మే,28:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో బక్రీద్ వేడుకలు ఉదయం నుండి ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పిల్లలు పెద్దలు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి మసీదులలో సామూహిక నమాజులు చేసు కున్నారు ఈద్ ముబారక్ చెప్పు కుంటూ ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపుకున్నారు మసీదులలో ప్రశాంత వాతావరణంలో పండు గ చాలా వైభోపితంగా సందడిగా జరిగినది

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

రైతుల పక్షపతి మంత్రి శ్రీధర్ బాబు

బిజెపి నేతల ఆరోపణలు ఆవాస్తవం

డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్

**మంథని, మే 28 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని రైతులందరి సంక్షేమమే లక్ష్యంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ స్పష్టం చేశారు. రైతు భరోసా పర్యటన భాగంగా మంథనిలో పర్యటించిన బిజెపి నాయకులు తమ నేత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా తమ ఉనికిని చాటు కోవడం కోసం బిజెపి నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు. మంథని నియోజకవర్గం తో పాటు రాష్ట్రంలోని రైతులందరికీ సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరం తరం కృషి చేస్తున్నారన్నారు. రైతుల కోసం ఎరువులు, విత్తనాలు, సాగు నీరు అందుబాటులో ఉంచుతూ ఆదుకుంటున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించడంతోపాటు అదనంగా మరో రూ. 500 బోనస్ చెల్లిస్తూ రైతులను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో కురిసే అకాల వర్షాలతో తడిసిన రంగు మారిన ధాన్యాన్ని సైతం తమ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి ఆదుకుంటామని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఐటీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించిన విషయం బిజెపి నాయకులకు తెలియ కపోవడం విచారకరమన్నారు.



రైతులకు అంద ుబాటులో గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించిందన్నారు. అక్కడక్కడ ఉన్న చిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి చూపెట్టడం సరికాదు అన్నారు. బిజెపి నాయకులు ఎన్నడు రైతుల పక్షాన నిలబడి మాట్లాడింది కానీ వారిని ఆదుకున్న తీరు చరిత్రలో లేదన్నారు. ఇప్పటికైనా రాజకీయశీ కోసం బిజెపి నేతలు తమ ప్రభుత్వాన్ని బదనాం చేయడం మానుకోవాలన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సువీన్ యాదవ్

–బోయినిపల్లి నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఘనంగా అభినందించిన ప్రభుత్వ విప్

–నివాసంలో ఆత్మీయ స్వాగతం.. సువీన్ యాదవ్ తో పాటు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**బోయినిపల్లి,మే28 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్ గురువారం వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సువీన్ యాదవ్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విప్ ఆది శ్రీనివాస్ సువీన్ యాదవ్‌కు ఆత్మీయంగా కరచాలనం చేస్తూ అభినందనలు తెలియజేశారు. అనంతరం శాలువ కప్పి సత్కరించారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన నూతన అధ్యక్షుడికి దిశానిర్దేశం చేశారు.

**కుటుంబ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న విప్:**

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సువీన్ యాదవ్ కుటుంబంతో తమకు దశాబ్దాలుగా ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా మల్లేష్ యాదవ్‌తో ఉన్న సడలని బంధాన్ని, నాటి రాజకీయ, వ్యక్తిగత ప్రయాణాన్ని గుర్తుచేసారు. పార్టీ కోసం, ప్రజా సేవ కోసం ఆ కుటుంబం చేసిన కృషిని కొనియాడారు. ఆనాటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, అదే నిబద్ధతతో సువీన్ యాదవ్ కూడా ప్రజల్లో ఉంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో బోయినిపల్లి మండల పరిధిలోని పలువురు ముఖ్య ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా తడగొండ గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్, మైనారిటీ నాయకులు మహమ్మద్ హుస్సేన్, ఇటీవల నూతనంగా ఎంపికైన ఆత్మ (ఏటీఎం) కమిటీ మెంబర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రజినీకాంత్ తదితరులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలిసి మండల పరిధిలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. భేటీ అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్ యువ నాయకత్వంలో బోయినిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో అత్యంత పటిష్టమైన శక్తిగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా తామంతా ఒకే తాటిపై నడుస్తూ అహర్నిశలు శ్రమిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మంచికి మారుపేరు వసంతం సార్

– మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

– అంగన్వాడి పాఠశాలకు కూలర్ బహుకరించిన కుటుంబ సభ్యులు



**మంథని, మే 28 (ప్రజాజ్యోతి):** ఉద్యోగంలో గాని, విధిలో కాని, ఊర్లో కానీ మంచికి మారుపేరుగా ఎల్లంకి వసంతం సార్ నిలిచారని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని మసీదు వాడ అంగన్వాడి పాఠశాలలో విశ్రాంత ఉద్యోగి స్వర్గీయ ఎల్లంకి వసంతం జయంతిని పురస్కరించుకుని వారి కుమారులు 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, వాసుదేవ్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల సౌకర్యార్థం కూలర్ ను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న వారి కుమారులు వంశీ, వాసు తమ తండ్రి స్మారకంగా చిన్నపిల్లలను వేసవి వేడి నుండి ఉపశమనం కలిగించేందుకు కూలర్ బహుకరించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఎల్లంకి రాధిక, ఎల్లంకి శ్రీలత,అనిరుద్, అక్షయ, నాయకులు ఎంఎస్ రెడ్డి, అలీమ్, అంగన్వాడీ టీచర్ జవహారి కుమారి పాల్గొన్నారు.

# సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు తరలించాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి

బోయినిపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



**బోయినిపల్లి,మే28 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలం రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. బోయినిపల్లి మండల కేంద్రం, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి తరలించాలని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో రైతులు అధైర్యపడకుండా ధాన్యం సేకరిస్తామని భరోసా కల్పించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.

# మహిళా సంఘ భవనాన్ని గ్రామపంచాయతీ సమీపంలోనే నిర్మించాలి




**జమ్మికుంట, మే 28 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామ మహిళా సంఘాల సభ్యుల కోసం మంజూరైన మహిళా సంఘ భవనాన్ని గ్రామపంచాయతీ సమీపంలోనే నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. మహిళా సంఘ భవనానికి ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షలు మంజూరు కాగా అట్టినిధులతో గ్రామ శివారులోని సర్వేనెంబర్ 1087 లో ఉన్న క్రీడా ప్రాంగణం, బతుకమ్మ ఘాటు వద్ద మహిళా సంఘ భవనం నిర్మాణం చేపట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం మహిళా సంఘ భవన నిర్మాణం చేపట్టాలని చూస్తున్న స్థలం సమీపంలోనే వరద కాలువ ఉందని అంతేకాకుండా పలువురి మృతుల సమాధులు సైతం అక్కడ ఉన్నాయని అన్నారు. ఆ ప్రదేశంలో మహిళా సంఘ భవన నిర్మాణం చేపడితే రాత్రి వేళలో మహిళా సంఘ సభ్యులకు సమావేశాలు నిర్వహించుకోవాలనుకుంటే తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని అన్నారు. అలాకాకుండా గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోనే మహిళా సంఘ భవన నిర్మాణం చేపడితే గ్రామ మహిళలందరికీ అనుకూలంగా ఉంటుందని అన్నారు. గ్రామానికి చెందిన కొందరు తమ పంతం నెగ్గాలనే ఆలోచనతో కాకుండా మహిళల పక్షాన ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఎవరి స్వలాభం కోసమో ఇతరులకు ఇబ్బందులు కలిగించాలని చూడడం సరి అయింది కాదని తక్షణమే పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలకు, మహిళలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకొని మహిళా సంఘ భవనాన్ని గ్రామపంచాయతీ సమీపంలోనే నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక చొరవ చూపాలని గ్రామ ప్రజలతో పాటు మహిళా సంఘాల సభ్యులు కోరారు.

# లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నియామకం..

– అడ్వకేట్ అకారి రాజేశంకు ఘన సన్మానం



**ధర్మారం,మే28(ప్రజాజ్యోతి న్యూస్):** నంది మేడారం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నియమితులైన ప్రముఖ న్యాయవాది అకారి రాజేశం అడ్వకేట్‌ను టి.టి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు తానిపర్తి తిరుపతి రావు,ఉపాధ్యక్షులు కాసర్ల మధుసూదన్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ ముంజాల హరికృష్ణ గౌడ్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పేదలు, బలహీన వర్గాలకు న్యాయం అందించడంలో అకారి రాజేశం ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. న్యాయ రంగంలో ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా ఆయన నియామకం న్యాయ వృత్తికే గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు. అకారి రాజేశం మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి బాధ్యత అప్పగించిన న్యాయ వ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన న్యాయ హక్కులు ప్రతి పేదవారికి చేరేలా కృషి చేస్తానని,బాధితులకు నిస్వార్ధ సేవ అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు,టి.టి.ఆర్. ఫౌండేషన్ సభ్యులు పాల్గొని అకారి రాజేశంకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత ఎన్టీఆర్

**– వంచ శ్రీనివాస్ రెడ్డి**

**– ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు**



కరీంనగర్, మే 28( ప్రజాజ్యోతి ) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు గురువారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు సినీ రంగంలో 303 చిత్రాల్లో నటించి, అనేక వైవిధ్యమైన పాత్రల ద్వారా కోట్లాది తెలుగు ప్రజల అభిమానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. సినిమా రంగంలో విభిన్నమైన పాత్రలను పోషించి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అనే నినాదంతో రాజకీయాల్లోకి వచ్చి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహానేత ఎన్టీఆర్ అని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రెండు రూపాయలకే కిలో బియ్యం, మద్యపాన నిషేధం, పేదలకు గృహాలు, వృద్ధాప్య పింఛన్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, దళిత విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు వంటి పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. పటేల్--పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకొచ్చి పరిపాలనను ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. అనంతరం హైదరాబాద్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో అలంకరించి నివాళులర్పించారు. తర్వాత బైపాస్ రోడ్డులోని శ్రీ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో 200 మంది వృద్ధులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే మార్కెట్ ప్రాంతంలోని వెంకటేశ్వరాలయం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి అన్నప్రసాద పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగుల బాలగౌడ్, రొడ్డ శ్రీనివాస్, సందబోయిన రాజేశం, రొడ్డ శ్రీధర్, ఎర్రవెల్లి రవీందర్, ఎర్రవెల్లి వినిత్, లొంక భాస్కర్ శర్మ, కళ్యాడపు నరేష్, సాధినేని ప్రభాకర్, వైద భూపతి, తీగుట్ల రమేష్ కుమార్, ఇట్ట మల్లేశం, తాటికొండ శేఖర్, బోలుమల్ల సదానందం, జాడి కనకయ్య, దాసరి రామకృష్ణ రెడ్డి, కొమ్మర నరేందర్ రెడ్డి, వేముల రాజేశం, ఉప్పు నారాయణ, ఆకుల కాంతయ్య, బి. రాజేంద్రం, ఎల్లిమిల్ల కిషన్, యంసాని ప్రభాకర్, సంగం నర్సయ్య, బండిపల్లి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బక్రీద్ వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

**వేములవాడ,మే,28:ప్రజాజ్యోతి.** త్యాగానికి, భక్తికి నిదర్శనమైన పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు, మైనార్టీ నాయకుడు ఫిర్ మహమ్మద్ నివాసానికి వెళ్లి ఫిర్ మహమ్మద్‌కు శాలువా కప్పి, బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ?అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ కేవలం వేడుక మాత్రమే కాదని, అది నిరుపమానమైన త్యాగానికి, దైవభక్తికి, మరియు కరుణకు నిలువెత్తు రూపమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో, సోదరభావంతో మెలగాలనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ మనకు అందిస్తుందని చెప్పారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ క్షేత్రం మతసామరస్యానికి నిలువెత్తు సాక్ష్యమని, ఇక్కడ హిందూ, ముస్లిం సోదరులు ఎల్లప్పుడూ ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటూ ఎంతో కలిసికట్టుగా జీవిస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. ?మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరులందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వర్ధిల్లాలని ఆయన



ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధిలో మైనార్టీ సోదరుల పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు పట్టణ ప్రజల సహకారంతో వేములవాడను మరింత ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా చైర్మన్ స్పష్టం చేశారు. ?తమ నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపినందుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోఆప్షన్ సభ్యుడు ఫిర్ మహమ్మద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపి జేబు సంస్థలా?

**– రాజకీయ దురుద్దేశంతోనే ఈడీ దాడులు**

**– సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**




కరీంనగర్ కలెక్టరేట్, మే 28( ప్రజాజ్యోతి ) కేంద్ర దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించకుండా బిజెపి మోడీ ప్రభుత్వం తమ జేబు సంస్థలుగా వాడుకుంటూ ప్రతిపక్ష నాయకులపై దాడులు కొనసాగిస్తుందని, అందులో భాగంగానే కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ఇంటిపై బుధవారం ఈడి దాడులు చేయించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. గురువారం రోజున సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి పిన రాయ్ విజయన్ ఇంటిపై ఈడి దాడులను ఖండిస్తూ, సిపిఎం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గీతాభవన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులను వేటాడిందుకు కేంద్ర ఏజెన్సీలను బిజెపి తమ సొంత జేబు సంస్థలుగా వాడుకుంటుందన్నారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడి, ఐటీ, ఎలక్షన్ కమిషన్ను బిజెపి దుర్వినియోగం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణచివేస్తుందన్నారు. అంబానీ, ఆదాని ఇళ్లల్లో, ఆఫీసుల్లో సోదాలు చేస్తే వేలకోట్ల రూపాయల అవినీతి, అక్రమ సొమ్ము దొరకదా అని ప్రశ్నించారు. మనీ లాండరింగ్ అంటూ నిరాధార ఆరోపణలతో విజయన్ ఇంటిపై ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దాడులు చేసిందన్నారు. దేశంలో ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్ గా బిజెపి పాలన కొనసాగుతుందన్నారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సిపిఎం నేతలపై ఒక్క కేసు కూడా లేదని, సిపిఎం విలువలతో కూడిన పార్టీ అన్నారు. బిజెపి,కాంగ్రెస్ మధ్య అపవిత్ర కూటమికి నిదర్శమని ఆరోపించారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపి, బలమైన ప్రత్యర్థి పార్టీల నాయకులను టార్గెట్గా చేసి దర్యాప్తు సంస్థలను ఉసిగొలుపుతుందన్నారు. ఈడీలకు, బేడీలకు, మోడీలకు భయపడే పార్టీ సిపిఎం కాదని, ఉడుత ఊపులకు బెదిరేది లేదని, స్వాతంత్ర పోరాటంలో ఆనాడు బ్రిటిష్ వారిని ఎదిరించిన చరిత్ర కమ్యూనిస్టు నాయకులదన్నారు. ప్రజలను సమీకరించి రాజకీయ, న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, రాయి కంటి శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, మాతంగి శంకర్, రత్నం సురేష్, సందేశ్, రాకేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎర్రబెల్లి రామారావు ఎన్నిక

సుల్తానాబాద్, మే 28: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా నారాయణపూర్ గ్రామ ఉపసర్పంచ్ ఎర్రబెల్లి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ములుగు జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం, సుల్తానాబాద్ మండల ఉపసర్పంచుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి రామారావు మాట్లాడుతూ ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మండలంలోని ఉపసర్పంచులందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఉపసర్పంచులు పేర్కొన్నారు.



# త్యాగానికి ప్రతీక బక్రీద్

## – మండలంలో ఘనంగా ఈద్– ఉల్ –అధా వేడుకలు



చిగురుమామిడి/మే 28, ప్రజా జ్యోతి చిగురు మామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఇందుర్తి, ఉల్లంపల్లి, కొండాపూర్, చిగురుమామిడి, ముది మాణిక్యం, ముల్కనూర్, బొమ్మనపల్లి, రేకొండ తదితర గ్రామాల్లో ఈద్–ఉల్–అధా బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మేజర్ గ్రామమైన ఇందుర్తిలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్ వాజీబ్ నమాజును ఆరు ఎక్కువ తక్బీర్లతో వాజీబ్ నమాజును ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు దుఆ చేశారు. హజ్రత్ ఇబ్రహీం అలైహి సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహి సలాం ల త్యాగాల ఫలితమే బక్రీద్ పండుగని , వారు నడిచిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అల్లాహ్ మెప్పు పొందాలని మతగురువులు సందేశం ఇచ్చారు. బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నటువంటి ముస్లిం సోదరులందరికీ పలువురు రాజకీయ నేతలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నమాజు అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు పరస్పరం ఒకరినొకరు తెలియజేసుకున్న సంతోషంతో జరుపుకున్నారు. కొంతమంది ముస్లిం సోదరులు హిందూ సోదరులను ఇంటికి పిలిపించుకొని వారికి పండుగ విందును ఇచ్చారు. స్వార్థం వీడి ప్రేమను పంచాలని భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సమాజంలో ఎదుటి వారి బాధలను ఆకలిని ఇబ్బందులను తెలుసుకొని వాటిని తీర్చే క్రమంలో సహాయం చేయడానికి ముందుండాలని మనుషులంతా ఒక్కటేనని మానవత్వం మన అభిమతమని జీవన ప్రమాణాలు కొనసాగించాలని సందేశమిస్తూ షాదుల్లా పండుగ నమాజును చదివించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు రఫిక్, ప్రధాన కార్యదర్శి ఎండి. ఉస్మాన్ పాషా, డైరెక్టర్ లు,వార్డు సభ్యులు ఉమ్మర్,మాజీ వార్డు సభ్యులు షేక్ సిరాజ్ పాషా,ఎండి జావిద్, నవాబ్, ఇక్బాల్ , మార్బుల్,అప్సర్, అమిన్ పాషా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులకు రేకుల ఇల్లు ధ్వంసం

- బొమ్మకల్‌లో పేద కుటుంబానికి తప్పిన పెను ప్రమాదం
- నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నాది
- బాధితులకు అంజన్ కుమార్ భరోసా



కరీంనగర్ టౌన్, మే28(ప్రజాజ్యోతి)గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల బీభత్సంతో బొమ్మకల్ సమీప ప్రాంతంలో రాజేష్ అనే పేద కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ఈదురుగాలుల ధాటికి రేకులతో నిర్మించిన ఇంటి పైకప్పు లేచిపోయి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ఇంట్లోని ఫ్రిడ్జ్, టీవీ సహ ఇతర సామాగ్రి చెల్లాచెదురైంది, వంట సామాగ్రి వర్షం నీటిలో కొట్టుకుపోయి కుటుంబం ఆర్థికంగా పూర్తిగా నష్టపోయింది, కుటుంబ యజమాని రాజేష్ ఒక ప్రైవేటు ఉద్యోగి ఇటీవల రోడ్డు ప్రమాదంలో పాలుకు తీవ్ర గాయమై ఇబ్బందులు పడుతున్నారు ఈ పరిస్థితుల్లో ఈ ఆపద వారికి మరింత మనోవేదనకు గురి చేసింది, అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మాజీ ఎంపిటిసి మొహమ్మద్ పాషా, సింగిల్ విండో వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, కాంగ్రెస్ నేతలు షాహిద్, వీర దేవేందర్ పటేల్, పెంట శేఖర్, దొంతి గోపి తదితరులతో కలిసి ధ్వంసమైన ఇంటిని పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించా రు. అనంతరం అంజన్ కుమార్ తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు.

# చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తాం

## – సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, మే 28( ప్రజాజ్యోతి ) రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్ మండలం నగునూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గురువారం సందర్శించి రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న సమస్యలను రైతుల నుంచే తెలుసుకున్న నరేందర్ రెడ్డి అక్కడి నుంచే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రత్యేక గోదాంలను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వారంలోగా కొనుగోలు కేంద్రం ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, ఒక్కరైతుకూ నష్టం జరగనివ్వమని అన్నారు. అకాల వర్షాలు వచ్చినా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. వాహనాల కొరత, హమాలీల కొరత కారణంగా కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినప్పటికీ రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సుడా చైర్మన్ వెంట పెంచాల లక్ష్మణ్ రావు, ఉప సర్పంచ్ హన్మంత్ రావు, సెంటర్ ఇంచార్జి అజయ్, అశోక్ రెడ్డి, కృష్ణా రెడ్డి, సాయిల్ల రాజు, శేఖర్ పాల్గొన్నారు

# బీజేపీ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు



తిమ్మాపూర్,మే 28 ( ప్రజాజ్యోతి ):- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం బిజెపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలి అని చెప్పారు తెలిపారు. పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహాభియాన్ కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల శిక్షణ తరగతులు మే నెలలో 30,31న నిర్వహించనున్నారు. వివిధ విభాగాలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం రోజున శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో, శిక్షణా తరగతుల కు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ సంస్థా గత నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి, పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు సిద్ధాంతపరమైన అవగాహన కల్పించేందుకు పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్ శిక్షణ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం , అంత్యోదయ చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమం సిద్ధాంతాలపై అవగాహన కల్పించడం, శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ముగింపు సమారోహ్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ లు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ అపేక్షితులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, సంచలన సమితి ప్రముఖ్ గుజ్జ శ్రీనివాస్, కార్యక్రమ ప్రముఖ్ కళ్యాం వాసుదేవ రెడ్డి వ్యవస్థ ప్రముఖ్ ఇనకొండ నాగేశ్వర్ రెడ్డి, సహ ప్రముక్ చింతం శ్రీనివాస్ వివిధ విభాగాలకు సంబంధించిన ప్రముక్ లు, ప్రబంధకులు బోంతల కళ్యాణ్ చంద్ర , సుగుర్తి జగదీశ్వర చారి, కనుమల్ల గణపతి, దండు కొమురయ్య, రంగు భాస్కరాచారి, పుప్పాల రఘు, అడిచేర్ల రాజు, బండ రమణ రెడ్డి , గుంజేటి శివకుమార్ , పైడిపల్లి శ్రీనివాస్ , రామిడి మహేందర్ రెడ్డి ,బుట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, వేల్పుల ఓదెలు, గడ్డం అరుణ్ గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కన్నం సాయి, అలివేలు సమ్మిరెడ్డి , దాసరి రమణారెడ్డి, కనుగంటి మధుకర్ రెడ్డి దూలం కిరణ్ , గుర్రాల వెంకటరెడ్డి, బోనాల మోహన్ , తనకు సాయి, అన్నాజీ వినీత్ కుమార్ , ప్రఫుల్ , జి వినోద్ , కడార్ల విమల్ కుమార్ , జయంత్ , కాల్వ శ్రీనివాస్, వి. ప్రవీణ్, రాపాక ప్రవీణ్ , కొట్టాల శ్రీనివాస్, జక్కోజు అనిల్ కుమార్ , బూడిద అశోక్ , రమేష్, అందెశేఖర్, దుర్శెట్టి అజయ్, దురిశెట్టి రమేష్ , ఎర్రోజు లక్ష్మణ్ , సంఘ నరేష్, చల్లూరి శ్రీధర్ , బుర్ర శ్రీనివాస్ , జాడి రాజు , ప్రదీప్ రెడ్డి, రవీందర్ యాదవ్, ఆకుల అనిల్, జంగ సునీల్ రెడ్డి , పి .కృష్ణ కిషోర్, కొయ్యడ శ్రీనివాస్ , గొల్లపల్లి మల్లేశం, పబ్బ తిరుపతి, కసాడి సంపత్ , సుగుణాకర్, సంతోష్ లతోపాటు మహిళా విభాగానికి సంబంధించి గుర్రాల నిర్మలారెడ్డి, చొప్పరి జయ శ్రీ , ఆవుల కీర్తి, చింతం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

**– వర్షానికి తడిసిన 10 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లుకు తరలింపు**

**– అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు**





రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -28 (ప్రజాజ్యోతి) తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అధికార యంత్రాంగం భరోసా ఇస్తుంది. అకాల వర్షాలకు తడిసిన వెంటనే ధాన్యం రైస్ మిల్లుకు తరలించి రైతాంగానికి భరోసా ఇచ్చింది. జిల్లాలో అకాల వర్షం కురిసి ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనతో ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రానికి చేరుకొని దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని వెంటనే నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ కు తరలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి భరోసా కల్పించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేస్తున్నామని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**వీణవంక, మే 28(ప్రజాజ్యోతి )** వీణవంక మండల వ్యాప్తంగా బక్రిద్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీకగా భావించే ఈ పవిత్ర పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయం వేళ సంప్రదాయ దుస్తుల్లో ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. దేశం, రాష్ట్రం శాంతి సౌభ్రాతృత్వాలతో అభివృద్ధి చెందాలని ప్రార్ధనలు చేశారు. ప్రార్ధనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో సర్పంచ్ జడల శ్రీకాంత్ ఆధ్వర్యంలో హిందూ సోదరులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసి మతసామరస్యాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో సోదరభావ వాతావరణం నెలకొంది. "మతాలు వేరు అయినా మనసులు ఒక్కటే" అనే సందేశంతో గ్రామ ప్రజలు పరస్పరం ప్రేమాభిమానాలు పంచుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకూ ఇదే చొరవతో పని చేయాలి

**– జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు**

**– తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలి**

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -28 (ప్రజాజ్యోతి)** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకూ అధికారులు ఇదే చొరవతో పని చేస్తూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ, తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం, అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి అపరల్ పార్క్‌కు హమాలీలను తరలించడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వారీగా ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ పై ఆరా తీసి, ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తయ్యేవం- ్కు అధికాం ులు ఇదే చొరవతో పని చేయాలని, రాబోయే వా రం రోజుల్లోగా కొనుగ ోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# వరి ధాన్యం రైతుల సమస్యలు పరిష్కరించాలి ; ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ ;

**కొత్తపల్లి కరీంనగర్ రూరల్/మే 28 ,(ప్రజా జ్యోతి )**

విలేకరులు సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరతగతిన పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం రైతులు ఇప్పటికీ కూడా వడ్లు కొనుగోలు కాక కల్లాల వద్ద ఐ కె పి సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు అని వారి బాధల పై రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ లేకుండా ఉన్నదని తక్షణమే రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి వారి ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేయాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు లచ్చయ్య,అంజయ్య,సతీష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**ఎండపల్లి, మే 28, ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల వ్యాప్తంగా గురువారం బక్రీద్ పండుగ వేడుకలు, ప్రశాంతంగా సాగాయి,ఈ సందర్భంగా ఇమామ్‌లు బక్రీద్ పర్వదిన విశిష్టతను వివరిస్తూ త్యాగనిరతి, దయ, కరుణ, సేవాభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పవిత్ర ఖురాన్ బోధనలను అనుసరిస్తూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవంతో జీవించాలని పిలుపునిచ్చారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడుస్తూ సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని పేర్కొన్నారు. బక్రీద్ ఖుర్బానీ సందర్భంగా మత సామరస్యాన్ని పరిరక్షించే లక్ష్యంతో గోవధను పూర్తిగా నిషేధించి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పారు. అన్ని మతాల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని, సామాజిక ఐక్యతకు కట్టుబడి ఉండాలని మత పెద్దలు సూచించారు. అనంతరం ముస్లింలు పరస్పర ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో మండలంలోని ముస్లిం సోదరులు,పాల్గొన్నారు



# కోతలు లేకుండా ధాన్యం కొనాలి

**– రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్**



**కథలాపూర్, మే 28(ప్రజాజ్యోతి):** కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లను నిర్వహించాలని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ డిమాండ్ చేశారు. మండలంలోని తాండ్రియాల ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించిరైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురురైతులు తమ ఇబ్బందులను వికాస్ రావు దృష్టికి తెచ్చారు. కోతలు కోసి ధాన్యం తెచ్చి నెలన్నరకు పైగా అవుతుందని, ఇప్పటికీ గింజ కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించారు. తూకం వేసిన ధాన్యం కూడా తరలించడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, వాహనాలు రావడం లేదంటూ ధాన్యం బస్తాలను కేంద్రాలలోనే నిలువ చేస్తున్నారని వివరించారు. ముఖ్యంగా 42 కిలోల బదులు 43 కిలోలు తూకం వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో, డాక్టర్ చెన్నమనేని వికాస్ వెంటనే స్థానిక ఆర్డీఓ జీవాకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతులను తూకంలో మోసం చేస్తున్నారని వర్షాలు పడితే ధాన్యం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ జీవాకర్, ఎలాంటి కోతలు లేకుండా నిబంధనల ప్రకారం తూకం వేయాలని అధికారులకు ఆదేశిస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు జాప్యం కారణంగా కొనుగోలు కేంద్రాలలో రైతులు పడుతున్న ఇబ్బందులు, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తిన వైనంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేసే ముందు సాధారణ ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బేషరతుగా తడిచిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యం, రంగు మారిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి, రైతులకు మద్దతు ధర అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకముందు పలు గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహేష్, సీనియర్ నాయకులు బద్రి సత్యం, ఆనంద్ రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, రవి, ప్రతాప్, శ్రీకర్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన మంటలు. మామిడి తోట దగ్ధం

**–70 చెట్లు, డ్రిప్ పైపులైన్ బూడిద. – రైతుకు భారీ నష్టం**



**బుగ్గారం మే 28.(ప్రజాజ్యోతి)** బుగ్గారం మండలం యశ్వంతరావు పేట గ్రామంలో మరోసారి అగ్ని ప్రమాదం చోటుచేసుకుని రైతుకు భారీ నష్టం కలిగించింది. పంట పొలాల్లో వరి కొయ్యలకు అంటించిన మంటలు అదుపుతప్పి సమీపంలోని మామిడి తోటకు వ్యాపించడంతో రెండు ఎకరాల్లో ఉన్న తోట పూర్తిగా దగ్ధమైంది. గ్రామానికి చెందిన బంద్ర భూమక్క--కాంతయ్య దంపతులకు చెందిన మామిడి తోటలో సుమారు 70 మామిడి చెట్లు కాలిపోయాయి. చెట్లతో పాటు ప్రభుత్వం సబ్సిడీపై ఏర్పాటు చేసుకున్న డ్రిప్ ఇరిగేషన్ పైపులైన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు కుటుంబం తెలిపింది. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే గ్రామస్థులు, రైతులు కలిసి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే తోటకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. సమీపంలోని ఇతర రైతుల వ్యవసాయ బావుల వద్ద ఉన్న మోటార్లు, పైపులు, సర్వీస్ వైరింగ్ కూడా మంటల్లో కాలిపోవడంతో అదనపు నష్టం వాటిల్లింది. కొద్ది రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో పంట అవశేషాలకు నిప్పంటించడం వల్ల వరుసగా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటునా ్నయి. అయినప్పటికీ కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ, గ్రామపంచ ాయతీ అధికారులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఇటువంటి ఘటనలు పునరావృతమవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ సబ్సిడీతో ఎంతో కష్టపడి అభివృద్ధి చేసుకున్న తోట అగ్నికి ఆహుతి కావడంతో తాము తీవ్రంగా నష్టపోయామని బాధిత రై తు కుటుంబం కన్నీరుమున్నీరైంది. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని వారు కోరుతున్నారు. పంట అవశేషాలు, చెత్తాచెదారాలకు నిప్పంటించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని గ్రామ సర్పంచ్, అధికారులు సూచించారు.

## విద్యుత్ వైర్లు తగిలి, ట్రాక్టర్ పై తరలిస్తున్న గడ్డి దగ్ధం,

**ఎండపల్లి, మే 28, ప్రజా జ్యోతి,** మండలంలోని గుల్లకోట గ్రామంలో గురువారం ట్రాక్టర్ పై తరలిస్తున్న గడ్డి కి విద్యుత్ వైర్లు తగిలి దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో అదే గ్రామానికి చెందిన అరిగెల మల్లయ్య అనే రైతు తన పొలం నుండి ఇంటికి పశువుల కోసం సుమారుగా100 నుండి 150 గడ్డి కట్టలను ట్రాక్టర్ పై తరలిస్తుండగా కోడిపుంజులపల్లి వంతెన సమీపంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో డ్రైవర్, పాడి రైతులు తప్పించుకోగా . డ్రైవర్ చాకచక్యంతో ట్రాక్టర్ దగ్ధం కాకుండా గడ్డి కట్టలను కింద పడేలా చర్యలు తీసుకున్నారు. బాధిత పాడి రైతులకు ఆర్థిక సాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా గ్రామంలో చాలాచోట్ల విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ, ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున, విద్యుత్ శాఖ అ1ధికారులు స్పందించి, కిందకు వేలాడుతున్న వైర్లను, పైకి ఉండేలా చేసి, చర్యలు చేపట్టాలని రైతులు స్థానికులు కోరుతున్నారు,



## ఐకేపీ నిర్లక్ష్యమా లారీ కాంట్రాక్టర్ల జాప్యమా నష్టపోతున్న రైతన్నలు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 28 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో రైతులు వరి కోసి ధాన్యం కుప్పలుగా వేసి 40- నుంచి 45 రోజులు గడచినప్పటికి ధాన్యన్ని కొనడంలో, తరలించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తము చేస్తున్నారు రైతులు తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఇది ఐకేపీసెంటర్ వాళ్ల నిర్లక్ష్యమా లేక రాజకీయనాయకుల రాజకీయమా తెలియడం లేదని రైతులు వాపోతున్నారు తమ పంట పండించడానికి 90 రోజులు పడితే, పంట పండిన అమ్మడానికి 45-50 రోజులు పడుతుందని ఆవేదన వ్యక్తము చేశారు తమ ధాన్యం తొందర కొనుగోలు చేయగలరు అని రైతులు కోరుకుంటున్నారు

## గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అదృశ్యం



**గొల్లపెల్లి మే 28 (ప్రజాజ్యోతి)** గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎల్పుల మల్లయ్య తండ్రి నర్సయ్య వయస్సు 65 సంవత్సరాలు కులం యాదవ అతాను తేదీ 13.05.2026 రోజున ఉదయం 9.00 గంటలకు కొండగట్టు మరియు వేములవాడ దైవ దర్శనానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు ఈ విషయమై తన కుమారుడు ఎల్పుల రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు అదృశ్యమైన ఎల్పుల మల్లయ్య చామనచాయ రంగు కలిగి ఎత్తు సుమారు 5.4 అడుగులు ఉండి తెల్లని షర్ట్ మరియు తెల్లని ధోతి ధరించి ఉన్నాడుఅతని ఆచూకీ తెలిసిన వారు వెంటనే గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు

## గొర్లు కాస్తూ బాలుడి మృతి

**బావిలో పడి మునిగినట్లు అనుమానం.. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు**



**బుగ్గారం, మే 28 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గొర్లు కాస్తున్న 11 ఏళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో బావిలో మృతి చెందాడు. ఈ ఘటనపై బాలుడి తండ్రి అనుమానం వ్యక్తం చేయడ ంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నాపూర్ గ్రామానికి చెందిన ఒర్సు శ్రీనివాస్ గొర్ల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. ఆయన చిన్న కుమారుడు శివకుమార్ (11)ను గ్రామానికి చెందిన పరుమాల మహేష్‌తో కలిసి గొర్లు చూసుకోవడానికి పంపించాడు. మధ్యాహ్న సమయంలో శ్రీనివాస్ ఇంటికి వెళ్లగా, అనంతరం మధ్యాహ్నం 2 గంట ల సమయంలో మహేష్ ఫోన్ చేసి బాలుడు కనిపించడం లేదని సమాచారం ఇచ్చాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కలిసి వెతకగా గ్రామ శివారులోని అంతడుపుల రామలింగయ్య వ్యవసాయ బావి వద్ద బాలుడి చెప్పులు కనిపించాయి. అనంతరం గ్రామానికి చెందిన ఒర్సు ప్రభాకర్ బావిలోకి దిగి బాలుడిని బయటకు తీశాడు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు గుర్తించారు. బాలుడు బాత్రూమ్‌కు వెళ్తానని చెప్పి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మునిగిపోయినట్లు పరుమాల మహేష్ తెలిపినట్లు సమాచారం. అయితే తన కుమారుడి మరణంపై మహేష్‌పై అనుమానం ఉందని బాలుడి తండ్రి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు బుగ్గారం ఎస్సై సతీష్ క్రైమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.